శృంగార రాముడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. శంకర్
సంగీతం: కె.వి. మహాదేవన్
తారకరామ
Bachi

— న టీ న టు లు —

డా॥ ఎన్. టి. రామారావు, శరత్‌బాబు, ప్రభాకరరెడ్డి
అల్లు రామలింగయ్య, నళినీకాంత్, లత, జయమాలిని
త్యాగరాజు, సి. హెచ్. కృష్ణమూర్తి, రామమోహన్
పండరీబాయి, జానకి, రమాప్రభ మొ॥వారు.

సాం కే తి క ని పు ణు లు

కథ, స్క్రీన్‌ప్లే	పి. డి. షెనాయ్
మాటలు	డి. వి. నరసరాజు
పాటలు	ఆత్రేయ
సంగీతం	కె. వి. మహదేవన్
ప్లేబాక్	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం; పి, సుశీల. వాణీజయరాం
ఆర్టు	ఎ. బాలు
ఫొటోగ్రఫీ	డి. వి. రాజారామ్
ఎడిటర్	కె. శంకర్, ఆర్. కృష్ణన్
రికార్డింగ్	స్వామినాథన్
డాన్స్	సలీమ్
లాబరేటరీ	ప్రసాద్ ఫిల్మ్ లాబరేటరీ
ప్రెస్ రిలేషన్స్	టి. ఆర్. నరసింహన్
పబ్లిసిటీ డిజైన్స్	వరదారెడ్డి, బాపి ఆర్ట్సు

విడుదల :

ఆంధ్ర : తారకరామా

సీడెడ్ : నవభారత్

మైసూర్ : అజంతా

కథా సంగ్రహం

రాజారాం కోటీశ్వరుడు. అతని తండ్రి కాశ్మీర్ నుంచి వచ్చి తెలుగు దేశంలో స్థిరపడ్డాడు. రాజారాం యిచ్చిపోయిన ఆస్తిని యింకా అభివృద్ధి చేశాడు.

కాశ్మీర్ నుంచి ఒక బాల్యమిత్రుడు వచ్చి రాజారాంను కాశ్మీర్‌లో పరిశ్రమలు స్థాపించవలసిందిగా ఆహ్వానించుతాడు. రాజారాం అంగీకరించి కాశ్మీర్ వెడతాడు.

అక్కడ అంతా అయోమయంగా వుంటుంది. తనను ఆహ్వానించిన మిత్రుని కుతంత్రాలు ఒకటొకటి బయటపడతాయి - తాను బాల్యంలో యిష్టపడిన ఒక బాలిక యిప్పుడు పెద్దదై - తనను ప్రేమిస్తుంది - ఆమె ద్వారా యింకా రహస్యాలు తెలుసుకుంటాడు.

అన్నిటికంటే భయంకర రహస్యం - తన తండ్రి అక్కడ ఆర్జించిన సొమ్ము దొంగ సొమ్ము అని తెలుసుకుంటాడు.

తన తండ్రి చేసిన పాపాలకు పరిహారంగా, ప్రాయశ్చిత్తంగా రాజారాం చేసిన పనులు - అందుకు అతను ఎదుర్కొన్న అడ్డంకులూ, సమస్యలూ, వాటి పరిష్కారాలు.

- వెండితెరపై చూడండి !

పాటలు

పాట 1

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం

ఈ రోజు ఈ రోజే - ఇది నిన్నా కాదు - రేపూ కాదు - అదే దీని మోజు
ప్రతి మనిషి తనకే తెలియక - పుడతాడొకరోజు
తానొకడే పుట్టినట్టు - చేస్తాడు పుట్టినరోజు
రోజులు తెలియని పుట్టుకలున్నాయ్ - పుట్టుకలేని రోజే లేదోయ్
పుట్టటమే ఒక గొప్పకాదు - పుట్టి గొప్పకావాలి-
ఈరోజే నా రోజని అనుకుంటే - ప్రతిరోజు ఒక పండగే
రేపూ రేపని వూరుకుంటే - ఈ రోజూ ఒక దండగే
ఇరవై నాలుగు గంటలు కాదోయి - ఈ క్షణమొకటే నీకొక రోజోయి
అనుభవించు వున్న క్షణాన్ని - అందినంత ఆనందాన్ని

పాట 2

రచన ; ఆచార్య ఆత్రేయ

పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

హవ్ ఆర్యూయూ.... హవ్ డూయూడు అని అడగాలి
ఫ్లవరంటే అమ్మాయి షవర్లే నవ్వాలి - రివర్లే వురకాలి
హేపీ టు మీట్ యు సర్ - వెరీ వెరీ హేపీ- టు సర్వ్ యు సర్
ఎప్పుడేమి కావాలో ఎలా ఎలా చెయ్యాలో
మీ రుచులు ఏమిటో అభిరుచులు ఏమిటో చెబితే చేసేందుకున్నాను
ఒకసారి చేశాక చెప్పకనే చేసేస్తానని చెప్పాలి
కష్టపడి వచ్చారు కాసేపు పడుకోండి
నీరసంగ వున్నారు ఈ పళ్ళరసం తాగండి
వేడి తగ్గిపోతుంది స్నానం చెయ్యండి
పడుకోబోయే ముందు పాలు తాగండి

వూరుగాని వూరొచ్చిన మీకు వుపచారాలు చెయ్యాలి
అత్తారింట్లో అల్లుడిలా అడిగిందంతా యివ్వాలి – మీరడిగిందంతా యివ్వాలి
ఐ లైక్ యు డూ యు లైక్మీ – ఇఫ్ ఐ లవ్ యు విల్ యు లవ్మీ
అందాక వచ్చాక అడగకనే నేనడిగేలా చెయ్యాలి

పాట 3 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ~~పి. సుశీల~~ వాణిజయరాం

ఆమె : నందమూరి అందగాడా నేనందుకున్న చందురూడా
అతను ; కాశ్మీరు కన్నెపిల్లా నే కట్టుకున్న ప్రేమఖిల్లా
ఇద్దరు ; ఇద్దరం కలిశాము యీ వేళా–ఎండలో కాస్తుంది పండువెన్నెలా....
ఆమె : మంచితనం చక్కదనం ఒక్కచైన చోటా
పూస్తుంది దానిమ్మ తోట పూతోట
అతను ; పడుచుతనం గడుసుదనం పాడేది పాట
పలుకుతుంది ప్రతి పిట్ట నోట
ఆమె ; మంచుమీది ఆట మనకు ముచ్చట
అతను మనమంటే మంచుకే ఎంతో ముద్దు
ఆమె : మంచుకొండమీద శివుడు నాట్యమాడినాడు
పార్వతికి తనలోని సగమిచ్చినాడు.
అతను అదే మంచుమీద కలిసి ఆడాము నేడు
ఆది దంపతులం మనం ఏనాడూ
ఆమె : పుట్టినిల్లు మెట్టినిల్లు యీ పడవలోనే
మొదటి రాత్రి పడకటిల్లుకొలనులోనే
అతను : ఆకాశం కడుతుంది తారల జలతారు–గులాబీలు చల్లుతాయి పన్నీరు
ఆమె ; నీకు నాకు సాటిలేరు ఎవ్వరు
అతను : నువ్వూ నేనే ప్రేమకు మారుపేరు....

పాట 4

రచన ఆచార్య ఆత్రేయ
పాడినవారు : వాణీజయరాం

చీటికి ప్రాణం చేవ్రాలు - ఆ చీటీలన్నవి రెండు రకాలు
చిరిగి ముక్కలై పోయేవి - చెరగక మక్కువ దోచేవి
నా వయసొక చీటీ - నా సొగసొక చీటీ
వాటికి ప్రాణం పోయి - నీ చేవ్రాలతోటి
నీ భాషొకటి నా భాషొకటి - ఇద్దరి కళ్ళకు లిపి వొకటి
అది చేసే బాసలు శతకోటి
ఈ పెదవులు చూడు - ఆ మధువులు చూడు
రెంటికి యిచ్చేశెయ్ - ఓ ముద్దుల చీటీ
నీ ఆశొకటి నా ఆశొకటి - ఇద్దరమాడే ఆటొకటి
ఇది నీకూ నాకూ తొలి పోటీ....

పాట 5

రచన ; ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

ఆడేదే ఆడది - ఆడించే చెయ్యెవరిది....?
నీది నాదీ కానిది ఏమిటది....?
ఎవ్వరి పాటో పాడుతున్నాను - ఏ తాళానికో ఆడుతున్నాను
పెదవికి మధువును అందిస్తూ - వయసుకు సొగసును చూపిస్తూ
నాలో నేను ఏమవుతున్నది - మీలో ఎవరికి చెప్పను.
కన్నెసొగసులో కైపులున్నాయి - కన్నుల గిన్నెల నింపుతున్నాయి.
గబ గబ గడ గడ తాగండి - అడుగుల తడబడి తూలండి
తెల్లారాక తెలివొచ్చాక - ఏమవుతుందో చెప్పను.

పాట 6

రచన : ఆచార్య ఆత్రేయ


పాడినవారు : వాణీ జయరాం

ఆమె : వస్తానన్నావు – వస్తే చూస్తానన్నాను
పిచ్చిదాన్ని, వచ్చుంటావని నేనే ముందుగ వచ్చాను
అతను : వస్తానన్నాను – వస్తే చూస్తానన్నావు
పిచ్చిదాని కంగారంతా – ముందే వచ్చి చూశాను
ఇద్దరు : మగాడు ముందే రావాలి – ఆడది వచ్చి చేరాలి
అప్పుడే ఈడూ జోడూ కలవాలి ॥వస్తా॥

ఆమె : జన్మలుంటాయి – మన జంట కలిసేందుకు
అతడు : కాలముంటుంది – మన వెంట నడిచేందుకు
ఆమె : దేవుడుంటాడు రాసిందే రాసేందుకు
అతడు : ఎవరిచేతవును మన రాత మార్చేందుకు
ఇద్దరు : పవిత్ర ప్రేమకు యిన్నేళ్ళు – చరిత్ర రాసిన కన్నీళ్ళు
నిజాలు కావు మనకు – ఆ విషాద గీతాలు ॥వస్తా॥

ఆమె : ముంతాజ్ పుట్టింది – షాజహాను వలచేందుకు
అతడు : షాజహాను బ్రతికాడు – తాజ్‌మహల్ కట్టేందుకు
ఆమె : నీ మనసే నాకు మహలై వుంటే – మరణమెక్కడిది....?
అతడు : మరణం లేని మమతలకెందుకు మహల్లు కట్టేది
ఇద్దరు : యుగాలు ముందు వున్నాము – ముందు యుగాలు వుంటాము
ప్రేమకు వేరే వేరే పేర్లు పెడతామా.... ॥వస్తా॥

ఆమె : గంగా వోల్గాతో కలవాలి – మన ప్రేమతో
అతడు : తూర్పు పడమరలు చేరాలి – ఒక రంగులో
ఆమె : ప్రేమ ఏలాలి దేశాల రాజ్యాంగము
అతడు : పేద మహారాజు ఎక్కాలి ఒక పీఠము
ఇద్దరు : ప్రపంచమంతా ప్రతిరోజూ – వసంత రుతువై పూస్తుంది
అనంతమైన ఆనందం – నిరంతరంగా వుంటుంది ॥వస్తా॥


సత్యసాయి ప్రొడక్షన్స్
శృంగార రాముడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం:
కె. శంకర్
సంగీతం:
కె.వి. మహాదేవన్